నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

శనివారం 4 నవంబర్ 2023 | SURYAPET | పేజీలు : 12
SATURDAY, NOVEMBER 4, 2023 | | PAGES

## కాంగ్రెస్‌కు ఓటేస్తే
# రైతుబంధు బంద్

- 24 గంటల కరెంట్, రైతు బీమా ఉండదు
- అరవయ్యేండ్లలో ఆ పార్టీ చేసిందేమీ లేదు
- సమైక్య పాలనలో దేవరకొండలో కన్నపిల్లలను అమ్ముకున్న దుస్థితి
- స్వరాష్ట్రంలో సంతోషంగా అన్ని వర్గాల ప్రజలు
- కాంగ్రెస్, బీజేపీకి ఓటుతో గుణపాఠం చెప్పాలి
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- దేవరకొండలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం
- పాల్గొన్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, ముఖ్యనాయకులు



బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, నాయకులు చెరుకు సుధాకర్, బీల్యానాయక్ తదితరులు

అరవయ్యేండ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదేని, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటు వేస్తే రైతు బంధు రాదని, రైతు బీమా, 24 గంటల కరెంట్ పోతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. దేవరకొండ పట్టణంలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉన్నదని, అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో దేవరకొండ ప్రాంతం కరువుకాటకాలతో అల్లాడిందని, కన్నబిడ్డలను అమ్ముకునే పరిస్థితిని నాటి పాలకులు తెచ్చారని దుయ్యబట్టారు. ఏనాడూ ప్రజలను పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

– దేవరకొండ, అక్టోబర్ 3

8లో..

## రాజకీయ సన్యాసం
# ఉత్తమ్‌కు కొత్తేం కాదు



కోదాడలో మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

7లో..

- ప్రతి ఎన్నికల్లో ఇదే శపథం చేస్తూ జనంలో జోకర్ అయ్యిండు
- ప్యాకేజీ లీడర్ వేనేపల్లి
- సరిహద్దు నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర షురూ..
- సీఎం కేసీఆర్ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందంటున్న లబ్ధిదారులు
- అభివృద్ధి నిరోధక కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు సిద్ధం
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌కు భారీ మెజార్టీ ఖాయం
- బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్ల పల్లి రవీందర్‌రావు

# 9 ఏండ్లు.. కోట్ల మొక్కలు

### పచ్చదనంతో పరిఢవిల్లుతున్న సూర్యాపేట జిల్లా

- సత్ఫలితాలిస్తున్న హరితహారం
- ఉమ్మడి రాష్ట్రంలో 1 శాతమే అటవీ విస్తీర్ణం.. నేడు 10 శాతానికి పెంపు
- పచ్చని చెట్లతో కళకళలాడుతున్న పల్లెలు, పట్టణాలు
- వేసవిలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 50 నుంచి 44 డిగ్రీలకు తగ్గుదల
- పెరిగిన వర్షపాతం.. కరువుఛాయలు దూరం

4లో..



ఉమ్మడి రాష్ట్రంలో చెట్లు లేక, పచ్చదనం కనిపించక సూర్యాపేట జిల్లా కరువును తలపించేది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2015లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా హరితహారానికి శ్రీకారం చుట్టగా మొక్కలు నాటే కార్యక్రమం ఉద్యమంలా సాగుతున్నది. జిల్లాలో తొమ్మిదేండ్లలో 9 కోట్లకు పైనే మొక్కలు నాటుకున్నాయి. పల్లెలు, పట్టణాలతోపాటు వీధులు, రహదారులు పచ్చదనం పరుచుకున్నాయి. నాడు జిల్లాలో 1 శాతం ఉన్న అటవీ విస్తీర్ణం నేడు 10 శాతానికి చేరుకుంది. 10 వేల ఎకరాల నుంచి 70,477 ఎకరాల్లో చెట్లు పెరిగాయి. గతంలో 50 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూర్యాపేటలో నాలుగైదేండ్లుగా 44 డిగ్రీలకే పరిమితమైంది. గతం కంటే సమృద్ధిగా వర్షాలు పడడంతో చల్లని వాతావరణం ఏర్పడింది. చెరువులు, కుంటలు నిండడంతో బీడు భూములు సాగులోకి వచ్చాయి.

– సూర్యాపేట, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ)



చివ్వెంల మండలం ఖాసింపేట నుంచి మోదిన్‌పురం వెళ్లే రోడ్డు వెంట ఏపుగా పెరిగిన హరితహారం చెట్లు

## తొలి రోజు 3 నామినేషన్లు

### ఎన్నికల నోటిఫికేషన్ విడుదల.. నామినేషన్లు షురూ

అసెంబ్లీ ఎన్నికల ఘట్టం షురూ అయ్యింది. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ రాగా, శుక్రవారం నోటిఫికేషన్ విడులైంది. జిల్లా వ్యాప్తంగా తొలిరోజు మూడు నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావు తెలిపారు. సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాల్లో ప్రజావాణి పార్టీ తరపున లింగిడి వెంకటేశ్వర్లు, తుంగతుర్తి నియోజకవర్గంలో ఎంసీపీఐ అభ్యర్థి ఎదుల వీర పాపయ్య నామినేషన్ వేశారు.

– సూర్యాపేట, నవంబర్ 3

### అఫిడవిట్‌లో ప్రతి కాలం నింపాలి
- కలెక్టర్ వెంకట్రావ్

### సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్టులు పెడితే కేసులు
- ఎస్పీ రాహుల్ హెగ్డే

### బార్ కోడ్‌తో అక్రమ లిక్కర్ డంప్‌ను అడ్డుకుంటాం
- ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనిత

వివరాలు 3లో...